నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 28, అక్టోబర్ 2023 పేజీలు: 04

## ఎల్బీ నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా
# మధుయాష్కీ గౌడ్



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 27:

ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడును ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ ప్రకటించింది. శుక్రవారం రెండవ విడత జాబితాలో మధు యాష్కీ మిగతా 2లో..

## పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా
# హనుమాండ్ల యశస్విని రెడ్డి






- ఝాన్సీ రెడ్డికి బదులు కోడలు యశస్విని రెడ్డి
- మంత్రి ఎర్రబెల్లితో ఢీకొననున్న యశస్వినీ రెడ్డి..
- పాలకుర్తిలో మరోసారి హాట్‌టాపిక్‌గా కాంగ్రెస్ అభ్యర్థి కొత్త పేరు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 27:

"పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డిల కోడలు యశస్విని రెడ్డి ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ ప్రకటించింది. శుక్రవారం రెండవ విడత జాబితాలో ఆమె పేరును ప్రకటించారు. హనుమాండ్ల ఝాన్సీ భారత పౌరసత్వం లభించక పోవడంతో ఆమె కోడలికి అవకాశం లభించింది. బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లితో పోటీ పడనున్నారు." 2

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రజానీకానికి అభినందనలు

- ప్రజాస్వామ్య దేశంలో అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలి
- అచ్చంపేట గడ్డపై విజయఢంకా మోగిస్తాం.. హ్యాట్రిక్ సాధిస్తాం..
- సోనియమ్మ నాడు బలిదేవత.. నేడు తల్లి దేవతగా మారిందా?
- రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ దాడులు ఎక్కువయ్యాయి..
- ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

2

## ప్రతిపక్షాల మాటలు నమ్మి
# మోసపోవద్దు
### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్) అక్టోబర్ 27:

**ప్రతిపక్షాల మాటలు** నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.మండలంలోని భోజ్యా తండాకు చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు మాలోతు రమేష్, యూత్ నాయకులు సందీప్, ప్రతాప్, భాస్కర్, అశోక్, రవి, సాయి, మురళి, నవీన్‌లు బీఆర్ఎస్ లో చేరారు. హరిపిరాల గ్రామ శివారు కాశె గూడెంకు మిగతా 2లో..



## పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా
# హనుమాండ్ల యశస్వినిరెడ్డి



(మొదటిపేజీ తరువాయి..)

**యశస్విని మామిడాల పూర్తి వివరాలు**

**పూర్తి పేరు:** యశస్విని మామిడాల
**భర్త పేరు:** హనుమాండ్ల రాజారామ్ మోహన్ రెడ్డి
**విద్య:** బీటెక్

యశస్విని భారతదేశంలోని హైదరాబాద్‌లో మామిడాల తిరుపతి రెడ్డి మరియు మాధవి దంపతులకు జన్మించింది. ఆమె ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత, ఆమె డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డిల కుమారుడు హనుమాండ్ల రాజారామ్ మోహన్ రెడ్డిని వివాహం చేసుకుంది. 2018లో అమెరికాకు మకాం మార్చింది. ప్రస్తుతం, యశస్విని యూఎస్‌లోని కాలిఫోర్నియాలో కుటుంబ యాజమాన్యంలోని రియల్ ఎస్టేట్ మరియు ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ కంపెనీ అయిన రాజ్ ప్రాపర్టీస్‌లో ఉద్యోగం చేస్తోంది. ఆమె పాత్రలో, ఆమె అపార్ట్‌మెంట్‌లు, ఒకే కుటుంబ గృహాలు మరియు వాణిజ్య స్థలాలతో సహా 1000 యూనిట్లతో కూడిన విభిన్న రియల్ ఎస్టేట్ పోర్ట్‌ఫోలియోను పర్యవేక్షిస్తుంది. తన పనితో పాటు, యశస్విని తనకు చేతనైన రీతిలో ఇతరులకు సహాయం చేయడానికి ఇష్టపడుతుంది. ఇతరులకు సహాయం చేయాలనే ఆమె అభిరుచి ఆమె చిన్ననాటి నుండి మొదలైంది మరియు ఆమె మహిళా సాధికారత తెలుగు సంఘం (%ఔజుగూ%) కార్యకలాపాలలో కూడా చురుకుగా పాల్గొంది, అక్కడ ఆమె అనేక నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలకు మరియు వెనుకబడిన కుటుంబాలకు విద్య సహాయానికి మద్దతు ఇచ్చింది.

## ఎల్‌బీ నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా
# మధుయాష్కీ గౌడ్

(మొదటిపేజీ తరువాయి..)

గౌడ్‌ను ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో పోటీ పడనున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించడంతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది ఇరువురి మధ్య గట్టి పోటీ ఉంటుందని ఎల్బీనగర్ ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు.

## ప్రతిపక్షాల మాటలు నమ్మి
# మోసపోవద్దు

(మొదటిపేజీ తరువాయి..)

చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ హుస్సేన్, షేక్ మదార్ , ఎండీ ఖాదర్, షేక్ ఇమామ్, షేక్ అక్బర్ , ఎండీ ముజీద్ తదితరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర మంత్రి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు అందరు మీ ఇండ్ల ముందుకు వస్తారని.. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపెడుతామని ఎన్నో మాయ మాటలు చెబుతారన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి గోసపడొద్దన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత పరిస్థితుల్లో మార్పును గ్రహించుకోవాలన్నారు. బీఆర్ఎస్ పటిష్టతకు పాటుపడే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ.. తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే అక్కడ కేసీఆర్ ఉండాలని.. ఇక్కడ పాలకుర్తిలో దయన్న ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సర్పంచ్ మాలోతు కాలు నాయక్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అలయ్..బలయ్ కార్యక్రమానికి నేతలు..

**ఉమ్మడి మెదక్, భామిని రఘుపతి (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 27:**

సంగారెడ్డి జిల్లా అందోలు నూయోజిక వర్గం రైకోడ్ మండలము పీ పద్పల్లీ గ్రామం నుండి బీఆర్‌యస్ నాయకులు అధిక స్యంకలో క్రంతి కిరను ఎంఎల్‌ఏ ఆలైబలై కర్యక్రనికి వెళుతున్నారు ఈకార్యక్రమంలో సర్పంచ్ అనీల్ కుమార్ రైతు సమన్వయ కమిటీ కో ఆర్డినేటర్ అంబూ పాటిల్ బీ ఆర్ యస్ పార్టి అధ్యక్షుడు రామ్ పాటిల్ కురుమ సంగం అధ్యక్షుడు గొడేపల్లీ మళ్ళయ మైనారిటీ అధ్యక్షుడు సాజిట్ మియ్యా మెంబర్ రమేష్ యూత్ బీ ఆర్ యస్ అధ్యక్షుడు మారుతీరావు కోటగిరి నింగప్పా ర్యకల విఠల్ సింగీతం రాజు కాపు మాల్ రెడ్డి పుండే పల్లీ వెంకట్ రావు కిషన్ రావు పుట్టి నరసింహులు సుభాష్ రెడ్డి యస్ రమేశ్ సా యి కుమార్ మున్నూరి అంజన్న కలపలి రమేష్ యి తర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసిన
# ప్రజానీకానికి అభినందనలు

- ప్రజాస్వామ్య దేశంలో అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలి
- అచ్చంపేట గడ్డపై విజయఢంకా మోగిస్తాం.. హ్యాట్రిక్ సాధిస్తాం..
- సోనియమ్మ నాడు బలిదేవత, నేడు తల్లి దేవతగా మారిందా?
- రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ దాడులు ఎక్కువయ్యాయి.
- ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ అక్టోబర్ 27:**



అచ్చంపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజానీకం రావడంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీ శ్రేణులకు, నాయకులకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు బహిరంగ సభకు తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని టీచర్స్ కాలనీ ఎమ్మెల్యే స్వగృహం నందు విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గువ్వల మాట్లాడుతూ...... ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటును డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా వినియోగించుకుని ఓటును వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు దాడులకు, కుట్రలకు పూనుకుంటున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని శాంతియుతంగా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం చేపడుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు దిగుతుండడంపై తీవ్రంగా ఖండించారు. ఇలానే దాడులకు పూనుకుంటే ప్రతి దాడులు తప్పవని ఈ సందర్భంగా ఘాటుగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ దొంగల ముఠాగా నాపై, నా సతీమణి, నా పార్టీ నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్లకు కక్కుర్తి పడి తెలంగాణ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాదా అని ప్రశ్నించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకమును ఆపాలని కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేయడం దుర్మార్గమైన చర్యన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ప్రజలు, దళితులు, సంబంధ వర్గాల ప్రజలు బాగుపడుతుంటే ఇలాంటి కుట్రలు పన్నడం సబబు కాదన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి రైతులను నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పీసీసీ నాడు సోనియమ్మ ను బలి దేవత అని నేడు తల్లి దేవత ఎలా అయిందని వ్యంగంగా మాట్లాడారు. అచ్చంపేట పట్టణంలో బహిరంగ సభ సిరిసిల్ల తర్వాత మన దగ్గరనే బ్రహ్మాండంగా సభ జరిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వచ్చేనెల నవంబర్ 30న. మీ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ పార్టీ గుర్తుకే మీ ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. రెండు పర్యాలుగా బిఆర్ఎస్ పార్టీనీ ప్రజలు గెలిపించారన్నారు. అచ్చంపేట గడ్డపై బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరవేసి ముచ్చటగా మూడుసార్లు హ్యాట్రిక్స్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలిచి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎడ్ల నరసింహ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, ఎంపీపీ శాంత కుమారి లోక్యా నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసి రామ్ నాయక్, పదర జెడ్పీటిసి రాంబాబు నాయక్, కౌన్సిలర్ రమేష్ రావు, సుంకరి నిర్మల బాలరాజు, నాయకులు గోపాల్, తిరుపతి యాదవ్, మనోహర్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రౌడీయిజానికి తెరలేపిన కాంగ్రెస్ గుండాలు

- మాయమాటలు చెప్పి కాంగ్రెస్ కండువా కప్పారు: సర్పంచ్ వెన్నెల
- సొంత గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు
- దాడులపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తాం
- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు





**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 27:**

రోజురోజుకు నియోజకవర్గంలో రౌడీ నిజాన్ని తల పించే విధంగా కాంగ్రెస్ వారు చెలరేగి మా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులకు పూనుకోవడంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామం లో శుక్రవారం పర్యటిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ అల్లరి ముఖాలు దాడులకు దిగడం ఎంతవరకు సమంజసమని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. అమ్రాబాద్ గడ్డన ప్రత్యేకించి స్వల్ప ఓట్లతో కాంగ్రెస్ మెజార్టీ సాధించిందని దానికి కారణం ఏమిటి అనేది ఇక్కడ ఉన్న వారందరికీ తెలుసునన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న వాళ్లు ఎవరో తెలుసు నని వివరించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి ఏదో రకంగా కొంత మేరకు మెజార్టీ సాధించాలని చూస్తున్నారనారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో అప్పర్ ప్లాట్ గడ్డపై చరిత్ర తిరగరాస్తామని సవాల్ విసిరారు. తెలుగుపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ వెన్నెల వెంకటయ్య మాట్లాడుతూ.... నేను నీ తోడ పుట్టిన చెల్లి లాంటి దానిని నా ఊపిరి ఉన్నంతవరకు నిన్ను విడిచి పోయే ప్రసక్తే లేదన్నారు. నేను పార్టీని వదిలాలని ఒకవేళ వస్తే నా ఊపిరి వదిలితే తప్ప అప్పటివరకు నా శ్వాస, నా ఊపిరి, మీరు, కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ అన్ని మీరేనని తమ మాటలతో కచ్చితంగా వివరించారు. మాచారం గ్రామానికి చెందిన పేర్మల రామచంద్రయ్య భావోద్వేగానికి గురై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగిందన్నారు. ఏదైనా స్వేచ్ఛ ఉందంటే అది ఒక బిఆర్ఎస్ పార్టీలోనే అనుకున్న స్వేచ్ఛ ఉంటుందన్నారు. మనసు చంపుకొని వేరే పార్టీలో ఉండలేకపోతున్నామని తెలిపారు.



**సొంతగూటికి చేరుకున్న సర్పంచ్, సీనియర్ సోషల్ మీడియా నాయకుడు..**

కాంగ్రెస్ పార్టీ నాయకుల బల వంతపు ఒత్తిళ్లతో కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఒక్కరోజుకే పార్టీలో స్వేచ్ఛ గా, ఆత్మ అభిమానాలు చంపుకోలేక పోయామని తెలిపా రు. మళ్ళీ సొంత గూటికే చేరడం మాకెంతో సంతోషం ఉందన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. మా ప్రాణం ఉన్నంతవరకు బాలరాజ్ తోనే ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలిపారు. వారితోపాటు ఎమ్మెల్యే సమక్షంలో మరి కొంతమంది బిఆర్ఎస్ గుటీకి చేరుకున్నారు.

**ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తాం..: ఎమ్మెల్యే గువ్వల**

కాంగ్రెస్ వాళ్లు రౌడీ, గుండాల మాదిరిగా దాడులు చేస్తుండ్రుపై తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే ఇట్టి విషయంపై తక్షణమే ఎన్నికల కమిషనర్ అధికారికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

**సర్పంచ్ శ్రీరామ్ నాయక్‌పై దాడి. సీనియర్ నాయకుడు సైదులుపై రక్తపు మరకలు..**

సర్పంచినని చూడకుండా కాంగ్రెస్ వాళ్లు మాచారం గ్రామంలో ఎమ్మెల్యే తో పాటు వెళుతుండగా ఒక్కసారిగా రౌడీలు, గుండాలు మాదిరిగా మాపై దాడులకు తీవ్రంగా ఖండిస్తున్నామని మన్ననూర్ గ్రామ సర్పంచ్ శ్రీరామ్ నాయక్ ఫోకస్ న్యూస్ తో తెలిపారు. అదేవిధంగా మాచారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సైదులు పై కాంగ్రెస్ అల్లరి ముఖాలు దాడి చేయడం పట్ల కాలు, మెడ భాగం లో రక్తపు మరకలు అయ్యావని తెలిపారు. ఇట్టి విషయంపై మండల పార్టీ అధ్యక్షుడు, పార్టీ నాయకులు అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దాడులకు పూలుకున్న వ్యక్తులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు పెట్టాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు పేర్మల చెన్నకేశవులు, అమ్రాబాద్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీరామ్ నాయక్, మాచారం సర్పంచ్ పెద్దిరాజు, మద్దిమడుగు దేవస్థాన కమిటీ డైరెక్టర్, మన్ననూర్ మాజీ సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు, పార్టీ నాయకులు మంతటి వెంకటరమణ, వెంకటేష్, పోల సతీష్ లతో పాటు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఐక్యతతోనే మాలల అభివృద్ధి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 27:**

ఐక్యతతోనే మాలల అభివృద్ధి సాధ్యమని మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ అన్నారు. పట్టణ కేంద్రంలో మాల మహానాడు ఆవిర్భావ వేడుకలు సంఘ డివిజన్ అధ్యక్షుడు గొడిశాల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మాలలు క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. మాలల సమస్యల పరిష్కారం, అభ్యున్నతి కై 2006 అక్టోబర్ 27 న అద్దంకి దయాకర్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ ఏటూరు నాగారం కేంద్రంగా తెలంగాణ మాల మహానాడు పురుడు పోసుకుందని తెలిపారు. అంచెలంచెలుగా సంఘం విస్తరించి నేడు జాతీయ మాలమహానాడు గా విస్తరించి అనేక పోరాటాలకు చిరునామా గా నిలిచిందన్నారు. దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ,మాలల అస్థిత్వమే లక్ష్యంగా బుద్ధుడు,పూలే, అంబేద్కర్ ల సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకెళ్ళడంలో మాల మహానాడు కృషి ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యనమల రాకేష్, ఎడ్ల రాజు, యనమాల క్రాంతి, మనోజ్ కుమార్, అనిల్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట్‌లో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

**ఉమ్మడి మెదక్, భామిని రఘుపతి (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 27:**



సదాశివపేట పద్మశాలీల అభివృద్ధి కొరకై ఐక్యత కొరకై ఆత్మీయ సమ్మేళనము తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలకు ఒక ఎమ్మెల్యే సీటును మన సంగారెడ్డి నియోజకవర్గానికి కేటాయించడం ఈ తరుణంలో మన పద్మశాలీల ఐక్యతను చాటి చెప్పే అవసరము చాలా ఉన్నది. కావున పద్మశాలి బంధువులంతా ఈ మీటింగ్ కు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని సంగారెడ్డి నియోజకవర్గంలోని పద్మశాలి కుల భావందవులందరూ తేదీ సమయము 29.10.2023 ఆదివారము ఉదయము.11-30 నిమిషములకు స్థలము శ్రీ దుర్గా గార్డెన్ నిజాంపూర్ రోడ్ సదాశిపేట ముఖ్య అతిథి గౌరవనీయులు శ్రీ చింత ప్రభాకర్ గారు రాష్ట్ర చేనేత అభివృద్ధి సమస్త చైర్మన్ పాల్గొంటున్నారు. పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం కొరకై సదాశిపేట పట్టణంలో ఇంటింటికి గడపగడపకు వెళ్లి కరపత్రములను అందించి మనమంతా ఐక్యతతో కలిసిమెలిసి ఉండాలని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిని పద్మశాలీలకు అవకాశం కల్పించడము చాలా గొప్ప విషయము ఈ కార్యక్రమంలో గౌరవ యూత్ అధ్యక్షులు కే శ్రీకాంత్ అలియాస్ ( డబ్బా నాని )నక్క ప్రభాకర్ చింత చంద్రశేఖర్ కోట రవీందర్ గంజి వెంకటేశం ఎన్న మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో బీఆర్ఎస్ దుకాణం బంద్

- ప్రజలను మభ్యపెట్టడమే బీఆర్ఎస్ నైజాం
- నియోజకవర్గానికి సాగునీరు అందిస్తానన్నది ఉత్తి మాటలేనా?
- బహిరంగ సభకు డబ్బు, మద్యం, బిర్యాని ఎగజల్లడమెనా మీ పని
- నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)- చారకొండ వెంకటేష్ అక్టోబర్ 27:**

రానున్న మరో 30 రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గంలో దుకాణ్ బంద్ కాబోతుందని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేటలో విలేకరుల సమా వేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ.. అచ్చంపేట పట్టణంలో 26న తలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజు ప్రజలను మరోసారి తప్పుదోవ పట్టించేలా మాట్లాడారని అన్నారు. నేటి వరకు అచ్చంపేటలో అభివృద్ధి శూన్యమని, మరో అవకాశం లేక ప్రజలు గెలిపిస్తే అభివృద్ధి చేస్తానంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మభ్యపెడుతున్నారని, గువ్వల మాట లకు మోసపోవద్దని ఈ సందర్భంగా తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం ప్రతి ఎకరాకు సాగునీరు అందించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. శ్రీ ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించినటువంటి ఎటువంటి అనుమతులు రాలేదన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రాజెక్టుల పనులు మొదలవుతున్నాయని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి మోసపూరితమైన ప్రకటన లకు అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు నమ్మే పరిస్థితులు లేరన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా అచ్చంపేట బహిరంగ సభకు పాల్గొనడం పట్ల కనీసం 10,000 వేల మంది జనాలు కూడా రాలేదన్నారు. ఈ అసమర్ధమైన పార్టీ వాళ్లకు డబ్బులు, మందు, బిర్యాని పొట్లాలు మొదలగునవి సమకూర్చి జనాన్ని తరలించే ప్రయత్నం చేశారన్నారు. బిఆర్ఎస్ నేతల మాటలు, కోటలు దాటేలా మాట్లాడడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

